(8) ఒక నిర్ధష్ట వ్యక్తి నుండి లేదా వ్యక్తుల సమూహం లేదా సంస్థల నుండి జీవవనరులు లేదా పరిజ్ఞానాన్ని వినియోగించుకొనిన సందర్భంలో అంగీకరించిన మొత్తాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా వారికి చెల్లించేలా చూడటానికి ప్రాధికార సంస్థ చర్యలు తీసుకోవచ్చును. అట్టి వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం లేదా సంస్థలను గుర్తించలేనపుడు, ద్రవ్య ప్రయోజనాలను జాతీయ జీవవైవిధ్య నిధిలో జమచేయాలి.

(9) వినియోగ ప్రయోజనాలలో 5 శాతాన్ని పరిపాలక, సర్వీసు ఛార్జీల నిమిత్తం ఆయా సందర్భాన్ని బట్టి ప్రాధికార సంస్థ లేదా మండలికి ప్రత్యేకించాలి.

(10) ప్రాధికార సంస్థ (4)వ ఉప నియమం క్రింద నిర్ణయించిన విధంగా అది నిర్ణయించిన విధానంలో ప్రయోజనాల అంశాలను పర్యవేక్షించాలి.

## 21. జాతీయ జీవవైవిధ్య నిధి వర్తింపు

(1) జాతీయ జీవవైవిధ్య నిధిని ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ లేదా ఈ విషయంలో ఆధీకృతం ఇచ్చిన విధంగా అట్టి ఇతర అధికారి నిర్వహించాలి.

(2) జాతీయ జీవవైవిధ్య నిధి రెండు ప్రత్యేక ఖాతా పద్దులను కలిగి వుంటుంది. ఒకటి కేంద్ర ప్రభుత్వం నుండి అందే రాబడులకు సంబంధించినది. మరోకటి ప్రాధికార సంస్థ ఫీజు, లైసెన్సు ఫీజు రాయల్టీ, ఇతర రాబడులకు సంబంధించినది.

## 22. జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు

(1) ప్రతి స్థానిక సంస్థ తన అధికార పరిధిలోపు ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయాలి.

(2) (1)వ ఉప నియమం క్రింద ఏర్పాటు అయిన జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో స్థానిక సంస్థచే ఎంపిక చేయబడిన ఒక ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఆరుగురుకు మించని వ్యక్తులతో వుండాలి. వీరిలో 1/3 వంతుకు తక్కువకాకుండా మహిళలు, 18 శాతానికి తక్కువకాకుండా షెడ్యూల్డు కులాలు / షెడ్యూల్డు తరగతులకు చెందిన వారు వుండాలి.

(3) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌ను స్థానిక సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ అధ్యక్షత వహించే సమావేశంలో కమిటీ సభ్యులలో నుండి ఒకరిని ఎన్నుకోవడమవుతుంది. ఓట్లు సమానంగా వచ్చిన సందర్భంలో స్థానిక సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ నిర్ణాయక ఓటును వేయడానికి అధికారాన్ని కలిగి వుంటారు.

(4) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు మూడు సంవత్సరాల పదవీ కాలపరిమితి వర్తింపులో వుంటుంది.

(5) స్థానిక శాసనసభ సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వుంటారు.

(6) జీవవైవిధ్య యాజమాన్య కమిటీ స్థానిక ప్రజలతో సంప్రదించి ప్రజా జీవవైవిధ్య రిజిస్టరును తయారు చేయడం ప్రధాన కర్తవ్యంగా వుంటుంది. రిజిస్టరులో స్థానిక జీవవనరుల లభ్యత, సహపరిజ్ఞానం వాటి వైద్య లేదా ఏదేని ఇతర వినియోగం లేదా వాటి సహసంబంధిత, ఇతర సంప్రదాయక పరిజ్ఞానంపై సమగ్ర సమాచారాన్ని కలిగివుండాలి.

(7) జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఇతర విధులుగా ఆమోదాన్ని మంజూరు చేయడానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలి లేదా ప్రాధికార సంస్థచే దానికి నిర్దేశించబడిన ఏదేని అంశంపై సలహా ఇవ్వడం, జీవవనరులను ఉపయోగిస్తున్న స్థానిక చికిత్సలు, ప్రాక్టీషనర్ల గురించిన సమగ్ర సమాచారాన్ని నిర్వహించడం వున్నాయి.

(8) ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల నమూనాను, అది కలిగి వుండాల్సిన వివరాలను, ఎలక్ట్రానిక్ డేటాబేస్ కోసం ఫార్మాట్‌ను నిర్ధిష్టపర్చడానికి ప్రాధికార సంస్థ చర్యలు తీసుకోవాలి.

(9) ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండళ్లు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల తయారు చేయడం కోసం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు మార్గదర్శకత్వాన్ని, సాంకేతిక మద్దతును సమకూర్చాలి.

(10) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లను చెల్లుబాటు అయ్యేలా చేస్తాయి.

(11) జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞాన వినియోగం కోసం ఇచ్చిన మంజూరుల వివరాలు, విధించిన ఫీజు వసూలు వివరాలు, పొందిన ప్రయోజనాల వివరాలు, వాటి పంపకం విధానం వివరాలతో కమిటీ ఒక రిజిస్టరును కూడా నిర్వహించాలి.

## 23. 50వ విభాగం క్రింద వివాదాల పరిష్కారం కోసం అపీలు చేయడం

(1) ప్రాధికార సంస్థ లేదా మండలి మధ్య లేదా ఒక మండలి, ఇతర మండళ్ల మధ్య ఏదేని ఉత్తరువు / ఆదేశం లేదా విధాన నిర్ణయంలో ఏదేని అంశంపైన వివాదం ఏర్పడినట్లయితే ప్రభావిత పక్షాలలో ఏదో ఒకటి అంటే ప్రాధికార సంస్థ మండలి ఆయా సందర్భాన్ని బట్టి చట్టంలోని 50వ విభాగం క్రింద ఫారం-5లో ఒక అపీలును కేంద్ర పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ కార్యదర్శికి దాఖలు చేయవచ్చును.

(2) ఒక రాష్ట్ర జీవవైవిధ్య మండలి, మరొక రాష్ట్ర జీవవైవిధ్య మండలి లేదా మండళ్ల మధ్య వివాదం ఏర్పడిన సందర్భంలో ప్రభావిత మండలి లేదా మండళ్లు వివాద అంశం లేదా అంశాలను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేయాలి. అది దానిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు నిర్దేశించచడమవుతుంది.

(3) అప్పీలు పత్రంలో కేసు వాస్తవాలు,అప్పీలును దాఖలు చేయడం కోసంఅప్పీలుదారు విశ్వసించిన కారణాలను, దాని ద్వారా అభ్యర్థించిన సహాయ వివరాలు వుండాలి.

(4) అప్పీలు పత్రంతో పాటు అప్పీలు దారుడు దేని ద్వారా అయితే నష్టపోతున్నారో ఆయా సందర్భాన్ని బట్టి అట్టి ఉత్తరువు, ఆదేశం లేదా విదాన నిర్ణయం యొక్క అధికారిక నకలును జతచేయాలి. అప్పీలు పత్రంపై అప్పీలుదారు అధికారిక ప్రతినిధిచే తగురీతిగా సంతకం చేయాలి.

(5) అప్పీలు పత్రాన్ని అప్పీలుదారు ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం తేదీ నుండి 30 రోజుల లోపు నాలుగు ప్రతులతో స్వయంగా గాని లేదా తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్టు ద్వారా గాని సమర్పించాలి. అయితే కేంద్ర ప్రభుత్వం అప్పీలును దాఖలు చేయడంలో జాప్యానికి, సహేతుకమయిన తగిన కారణం వుందని సంతృప్తి చెందినట్లయితే, అందుకు గల కారణాలకు

వ్రాత పూర్వకంగా నమోదు చేసి పైన తెలిపిన 30 రోజుల కాలపరిమితి ముగిసిన తరువాత అయితే ఆయా సందర్భాన్ని బట్టి ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం లేదా విధాన నిర్ణయం తేదీ నుండి 45 రోజులు కాలం ముగియడానికి ముందు అప్పీలును దాఖలు చేయడానికి అనుమతించవచ్చును.

(6) అప్పీలు విచారణ కోసం నోటీసును తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్టు ద్వారా ఫారం–6లో ఇవ్వాలి.

(7) కేంద్ర ప్రభుత్వం అప్పీలుదారు, ఇతర పక్షాల వాదనలు విన్న తరువాత అప్పీలు పరిష్కరించాలి.

(8) అప్పీలును పరిష్కరించే సమయంలో ఆక్షేపించిన ఉత్తరువు, ఆదేశం, లేదా విధానాన్ని ఆయా సందర్భాన్ని బట్టి మార్చడం, సవరించడం లేదా రద్దు చేయడంగా గాని వుండవచ్చును.

(9) వివాదాన్ని పరిష్కరించడంలో సంస్థకు సహజ న్యాయ సూత్రాలు సాధ్యమైన మేరకు ఆచరణాత్మకంగాను ఈ నియమం క్రింద కేంద్ర ప్రభుత్వం అనుసరించాల్సినట్టి అదే విధానాన్ని పాటించడానికి మార్గదర్శకంగా వుండాలి.

## 24. 61వ విభాగం క్రింద నోటీసును ఇచ్చే విధానం

(1) 61వ విభాగం (బి) ఖండం క్రింద నోటీసును ఇచ్చే విధానం ఈ క్రింది విధంగా వుండాలి. అదేవిటంటే–

(i) నోటీసు వ్రాత పూర్వకంగా ఫారం–VII లో వుండాలి

(ii) వ్యక్తి ఇస్తున్న నోటీసును ఈ క్రింది విధంగా పంపవచ్చును

(a) ఆరోపిత నేరం ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జరిగినట్లయితే, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు పంపాలి.

(b) ఆరోపిత నేరం రాష్ట్రంలో జరిగినట్లయితే, రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌కు పంపాలి.

(2) (1)వ ఉప నియమం నిర్దేశించిన నోటీసును తిరుగు రశీదుతో రిజిస్టరు పోస్ట్ ద్వారా పంపాలి.

(3) 61వ విభాగం (బి) ఖండం క్రింద పేర్కొనిన 30 రోజుల కాలపరిమితిని (1)వ ఉప నియమంలో పేర్కొనిన సంస్థలకు నోటీసు అందిన తేదీ నుండి లెక్కగట్టాలి.

# ఫారం - I

## (14వ నియమం)

## జీవవనరులు, సహసంప్రదాయక పరిజ్ఞాన వినియోగం కోసం ధరఖాస్తు ఫారం.

### భాగం - ఏ

**1. దరఖాస్తుదారుని పూర్తి వివరాలు**

(i) పేరు

(ii) శాశ్వత చిరునామా

(iii) భారతదేశంలో సంప్రదించవలసిన వ్యక్తి / ఏజెంట్ చిరునామా ఏదైనా వున్నట్లయితే,

(iv) వ్యవస్థ స్వరూపం వర్ణన (దరఖాస్తుదారు ఒక వ్యక్తి అయిన సందర్భంలో వ్యక్తి గత వివరాలు) దయ చేసి ప్రమాణీకరణకు సంబంధించిన పత్రాలను జతపర్చండి.

(v) వ్యాపార స్వభావం

(vi) సంస్థ టర్నోవరు రూపాయలలో మరియు అమెరికా డాలర్లలో

**2) అభ్యర్థించిన వినియోగ స్వభావం, జీవావరణ పదార్థం మరియు / లేదా వినియోగించు కోవాలను కొంటున్న సహపరిజ్ఞానం గురించి వివరాలు, నిర్ధిష్ట సమాచారం.**

(a) జీవవనరులు, వాటి సంప్రదాయక వినియోగం గుర్తింపు (శాస్త్రీయ నామం)

(b) ప్రతిపాదిత సేకరణ భౌగోళిక ప్రదేశం

(c) సంప్రదాయక పరిజ్ఞానం వివరణ / స్వభావం (మౌఖిక పత్రాలను సమకూర్చండి)

(d) సంప్రాదాయక పరిజ్ఞానాన్ని కలిగివున్న ఎవరేని గుర్తించిన వ్యక్తి / వర్గం

(e) సేకరించవలసిన జీవవనరు పరిమాణం (వివరణ పట్టికను ఇవ్వండి)

(f) జీవవనరును సేకరించాలని ప్రతిపాదించినట్టి కాల పరిమితి.

(g) సేకరణ చేయడానికి కంపెనీచే అధికారం ఇవ్వబడిన వ్యక్తుల పేర్లు, సంఖ్య.

(h) అభ్యర్థించిన వినియోగ ఉద్దేశం, పరిశోధన తరహా, పరిధితో సహా, దాని నుండి పొందుతున్న, పొందాలని ఆశిస్తున్న వాణిజ్య వినియోగం తదితర వివరాలు.

(i) ఏదేని వనరు సేకరణ జీవవైవిధ్యంలోని ఏదేని అంశానికి అపాయకరమా ? వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రమాదం వివరాలు.

3) పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనే ఏదేని జాతీయ సంస్థ వివరాలు.

4) అందుబాటులో గల వనరు ప్రాథమిక గమ్యస్థానం, పరిశోధన అభివృద్ధిని చేపట్టే ప్రదేశం గుర్తింపు.

5) దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, ఇతర ప్రయోజనాలు. ఇందులో వినియోగించుకొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన ఏదేని మేథోసంపతి హక్కు, పేటెంట్ వల్ల సమకూడిన ప్రయోజనాలు చేరివుంటాయి.

6) వినియోగించుకొనిన జీవవనరులు, పరిజ్ఞానం ద్వారా పొందిన వాటిలో దరఖాస్తుదారునికి లేదా అతను / ఆమెకు చెందిన దేశానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించే బయోటెక్నాలజికల్, శాస్త్రీయ, సామాజిక లేదా ఏదేని ఇతర ప్రయోజనాలు.

7) వినియోగించుకొనిన జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞానం వినియోగ వల్ల చేకూరే ప్రయోజనాలలో భారతదేశానికి / వర్గాలకు సమకూడే ప్రయోజనాల అంచనా

8) ప్రయోజన పంపకం కోసం ప్రతిపాదించిన యంత్రాంగం ఏర్పాట్లు.

9) సంబంధితమయినదిగా పరిగణించిన ఏదేని ఇతర సమాచారం

## భాగం - బి

**నేను / మేము**

- ప్రతిపాదిత జీవవనరుల సేకరణ వనరుల సుస్థిరతకు ప్రతికూల ప్రభావాన్ని చూపదని;
- ప్రతిపాదిత జీవవనరుల సేకరణ ఏదేని పర్యావరణ ప్రభావాన్ని కలుగచేయదని;
- ప్రతిపాదిత జీవవనరుల సేకరణ జీవావరణ వ్యవస్థలకు ఏదేని ప్రమాదాన్ని కలుగచేయదని;
- ప్రతిపాదిత జీవవనరుల సేకరణ స్థానిక వర్గాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపదని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

నేను/మేము దరఖాస్తుఫారంలో సమకూర్చిన సమాచారం నిజమైనదని, వాస్తవమైనదని, ఏదేని అవాస్తన / తప్పుడు సమాచారానికి నాకు / మాకు బాధ్యత వుంటుందని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

దరఖాస్తుదారుని సంతకం

ప్రదేశం : 

పేరు :

తేదీ :

పూర్తి చిరునామా :

# ఫారం – II

## (17వ నియమం)

పరిశోధన ఫలితాలను వాణిజ్య వినియోగం కోసం విదేశీ జాతీయులకు, కంపెనీలకు, ప్రవాస భారతీయులకు బదిలీచేయడం కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతిని కోరడానికి దరఖాస్తు.

1) దరఖాస్తుదారుని పూర్తి వివరములు

   i) పేరు

   ii) చిరునామా

   iii) వృత్తి పరమయిన స్వరూపం వర్ణన

   iv) వ్యవస్థాపరమయిన అనుబంధం (దయచేసి ప్రమాణీకరణకు సంబంధించిన పత్రాలను జతచేయండి)

2) నిర్వహించిన పరిశోధన ఫలితాల వివరాలు.

3) పరిశోధనకు వినియోగించిన జీవవనరులు మరియు / లేదా సహపరిజ్ఞానం వివరాలు

4) పరిశోధనకు వినియోగించిన జీవవనరును సేకరించినట్టి భౌగోళిక ప్రదేశం

5) పరిశోధనలో వినియోగించిన ఏదేని సంప్రదాయక పరిజ్ఞానం వివరాలు, సంప్రదాయక పరిజ్ఞానాన్ని కలిగివున్న ఎవరేని గుర్తించిన వ్యక్తి / వర్గం వివరాలు.

6) పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించినట్టి సంస్థ వివరాలు.

7) పరిశోధన ఫలితాలను ఎవరికి బదిలీచేయాలని అనుకొంటున్నారో ఆయా వ్యక్తి / సంస్థ వివరాలు.

8) బదిలీచేసిన పరిశోధన ఫలితాలను వ్యాపారీకరణ వల్ల వ్యక్తి / సంస్థకు ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, జీవ సాంకేతిక, శాస్త్రీయ, లేదా ఏదేని ఇతర ప్రయోజనాల వివరాలు.

9) పరిశోధన ఫలితాల బదిలీకోసం ఆమోదం కోరుతున్న దరఖాస్తుదారునికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, జీవ సాంకేతిక, శాస్త్రీయ లేదా ఏదేని ఇతర ప్రయోజనాల వివరాలు.

10) ప్రతిపాదిత స్వీకర్త, పరిశోధన ఫలితాల బదిలీ కోసం ఆమోదం కోరుతున్న దరఖాస్తుదారుని మధ్య కుదుర్చుకొన్న ఏదేని ఒప్పందం లేదా పరస్పర అవగాహనా ఒప్పందం వివరాలు.

## ప్రకటన

నేను / మేము దరఖాస్తు ఫారంలో సమకూర్చిన సమాచారం వాస్తవమైనదని, నిజమైనదని, ఏదేని తప్పుడు / అవాస్తవ సమాచారానికి నాకు / మాకు బాధ్యత వుంటుందని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

**దరఖాస్తుదారుని సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **పూర్తి చిరునామా :**

# ఫారం - III

## (18వ నియమం)

మేధోసంపత్తి హక్కు కోసం దరఖాస్తు చేయడానికి 'జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ' ముందస్తు ఆమోదాన్ని కోరడం కోసం దరఖాస్తు.

1) దరఖాస్తుదారుని పూర్తి వివరములు

   i) పేరు

   ii) చిరునామా

   iii) వృత్తి పరమయిన స్వరూపం వర్ణన

   iv) వ్యవస్థాపరమయిన అనుబంధం (దయచేసి ప్రమాణీకరణకు సంబంధించిన పత్రాలను జతచేయండి)

2) మేధోసంపత్తి హక్కును కోరుతున్నట్టి ఆవిష్కరణ వివరాలు

3) ఆవిష్కరణలో వినియోగించిన జీవవనరులు మరియు / లేదా సహ పరిజ్ఞానం వివరాలు.

4) ఆవిష్కరణలో వినియోగించిన జీవవనరులను సేకరించినట్టి భౌగోళిక ప్రదేశం.

5) ఆవిష్కరణలో వినియోగించిన ఏదేని పరిజ్ఞానం వివరాలు, ఆ సంప్రదాయక పరిజ్ఞానాన్ని కలిగివున్న ఎవరేని గుర్తించిన వ్యక్తి / వర్గం వివరాలు.

6) పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించినట్టి సంస్థ వివరాలు

7) ఆవిష్కరణ వ్యాపారీకరణ వల్ల దరఖాస్తుదారునికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, జీవ సాంకేతిక శాస్త్రీయ, లేదా ఏదేని ఇతర ప్రయోజనాల వివరాలు.

## ప్రకటన

నేను / మేము దరఖాస్తుఫారంలో సమకూర్చిన సమాచారం వాస్తవమైనదని, నిజమైనదని, ఏదేని తప్పుడు / అవాస్తవ సమాచారానికి నాకు / మాకు బాధ్యత వుంటుందని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

**దరఖాస్తుదారుని సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **పూర్తి చిరునామా :**

# ఫారం - IV

## (19వ నియమం)

వినియోగించుకొనిన జీవవనరు, సహపరిజ్ఞానాన్ని తృతీయ పక్షానికి బదిలీ కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం కోరడానికి దరఖాస్తు ఫారం.

1) దరఖాస్తుదారుని పూర్తి వివరములు

   i) పేరు

   ii) చిరునామా

   iii) వృత్తి పరమయిన స్వరూపం వర్ణన

   iv) వ్యవస్థాపరమయిన అనుబంధం (దయచేసి ప్రమాణీకరణకు సంబంధించిన పత్రాలను జతచేయండి)

2) వినియోగించుకొనిన జీవవనరుజీవపదార్థం, సంప్రదాయక పరిజ్ఞానం వివరాలు

3) కుదుర్చుకొన్న వినియోగ ఒప్పందం వివరాలు (ప్రతిని జతపర్చాల్సి వుంటుంది)

4) ఇప్పటికే అమలుపర్చిన ప్రయోజనాలు, యంత్రాంగం ప్రయోజన పంపకం కోసం ఏర్పాట్ల వివరాలు.

5) వినియోగించుకొనిన పదార్థం / పరిజ్ఞానంను ఎవరికి బదిలీ చేయాలని ఉద్దేశించిన 'తృతీయ పక్షం' వివరాలు.

6) ఉద్దేశించిన తృతీయ పక్షం బదిలీ లక్ష్యం

7) వినియోగించుకొనిన జీవ పదార్థం, పరిజ్ఞానాల బదిలీవల్ల తృతీయ పక్షానికి ఉద్దేశించిన లేదా ప్రాప్తించదగు ఆర్థిక, సామాజిక, జీవ సాంకేతిక శాస్త్రీయ, లేదా ఏదేని ఇతర ప్రయోజనాల వివరాలు.

8) దరఖాస్తుదారుడు, 'తృతీయ పక్షం' మధ్య కుదుర్చుకొనబోయే ఏదేని ఒప్పందం వివరాలు.

9) వినియోగించుకొనిన జీవవనరులు, సంప్రదాయక పరిజ్ఞానాన్ని తృతీయ పక్షం బదిలీ ద్వారా భారతదేశానికి / వర్గాలకు సమకూడే ప్రయోజనాల అంచనా.

10) ప్రతిపాదిత తృతీయ పక్ష బదిలీ ద్వారా ఉత్పన్నమయ్యే ప్రయోజనాల పంపకం కోసం ప్రతి పాదించిన యంత్రాంగం, ఏర్పాట్లు.

11) ఏదేని ఇతర సంబంధిత సమాచారం.

## ప్రకటన

నేను / మేము దరఖాస్తు ఫారంలో సమకూర్చిన సమాచారం నిజమైనదని, వాస్తవమైనదని, ఏదేని అవాస్తవ / తప్పుడు సమాచారం కోసం నాకు / మాకు బాధ్యత వుంటుందని ప్రకటిస్తున్నాను / ప్రకటిస్తున్నాం.

**దరఖాస్తుదారుని సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **పూర్తి చిరునామా :**

# ఫారం - V

## (23 (1)వ నియమం)

**అప్పీలు పత్రం ఫారం**

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు, మంత్రిత్వశాఖ కార్యదర్శి లేదా జాతీయ జీవవైవిధ్య సంస్థ ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ సమక్షంలో (ఆయా సందర్భాన్ని బట్టి)

(2002, జీవవైవిధ్య చట్టంలోని 50వ విభాగం క్రింద అప్పీలు పత్రం)

అప్పీలు నెం. ____________________ / 200

____________________________________

____________________ అప్పీలు దారు (లు) / వారి

వర్సెస్

______________________

______________________

____________________ ప్రతివాది (లు)

(ఇక్కడ ఆయా సందర్భాన్ని బట్టి సంస్థ / మండలి హోదాను పేర్కొనాలి)

ఈ క్రింది వాస్తవాలు, కారణాలపై ప్రతివాదిచే జారీ చేయబడిన ______________ తేదీగల ఉత్తరువుకు వ్యతిరేకంగా ఈ అపీలు పత్రాన్ని దాఖలు చేయడానికి అప్పీలుదారు విన్నవించారు.

1. వాస్తవాలు :- (ఇక్కడ కేసు వాస్తవ అంశాలను సంక్షిప్తంగా పేర్కొనాలి)

2. కారణాలు :- (ఇక్కడ అప్పీలు చేయడానికి గల కారణాలను పేర్కొనాలి)

i)

ii)

iii)

3. అభ్యర్థించిన సహాయం

i)

ii)

iii)

4. వినతి -

(ఎ) ఏదైతే పైన తెలియజేయబడినదో దాని దృష్ట్యా, ప్రతివాది ఉత్తరువు / నిర్ణయాన్ని రద్దు పర్చాలని / కొట్టివేయాలని అప్పీలుదారు వినమ్రంగా అభ్యర్థిస్తున్నారు.

(బి) ప్రతివాదిచే రూపొందించబడిన విధానం / మార్గదర్శకాలు / నియామావళి / నిబంధనావళులను ____________ మేరకు రద్దు చేయాలి / సవరించాలి / కొట్టి వేయాలి.

(సి) ____________________________________________________

____________________________________________________

**అప్పీలుదారు సంతకం**

**ప్రదేశం :** **పేరు :**

**తేదీ :** **చిరునామా :**

## పరిశీలన

అప్పీలుదారుడైన నేను పైన తెలియజేసిన విషయం నాకు తెలిసిన సమాచారం, విశ్వాసం మేరకు నిజమైనదని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

__________________ తేదిన సరిచూడటమయింది.

**ముద్ర, చిరునామాతో**
**అప్పీలుదారు సంతకం**

**జతపర్చినవి:** దేనికి వ్యతిరేకంగా అప్పీలును దాఖలు చేయబడిందో ఆ ఉత్తరువు / ఆదేశం / విధాన నిర్ణయానికి సంబంధించిన అధికారికమయిన నకలు

# ఫారం - VI

## (23 (6)వ నియమం)

**న్యూఢిల్లీలోని కేంద్ర భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు మంత్రిత్వశాఖ ___________**

**లేదా**

**జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సమక్షంలో (ఆయా సందర్భాన్ని బట్టి)**

అప్పీలు నెం. ____________________ / 20______

ఈక్రింది వారి మధ్య

________________________________

________________________________ : అప్పీలు

కక్షి దారు(లు)

________________________________ వర్సెస్

________________________________

________________________________

________________________________ ప్రతివాది (లు)

ఈక్రింది వారికి

________________________________

________________________________

________________________________

# (నోటీసు)

ఉత్తరువు / ఆదేశం / విధాన పరమయిన నిర్ణయానికి (వివరాలను ఇవ్వండి) వ్యతిరేకంగా అప్పీలు దారుచే దాఖలు చేయబడిన పై అప్పీలును ______________________ వద్ద ________________ తేదీన విచారణ చేయడానికి నిర్ణయించడమయిందని, దయచేసి ఈనోటీసు తీసుకోండి.

అప్పీలు పత్రం ప్రతులను, అపీలుతో పాటు దాఖలు చేసిన ఇతర అనుబంధాలను మీ నిర్దేశం కోసం పంపండమవుతున్నది.

అప్పీలు విచారణ సదరు తేదీన లేదా తరువాతి తేదిన విచారణకు వారు హాజరు కావడంలో విఫలమయినట్లయితే, మిమ్మలను ఏక పక్షీయులుగా పరిగణించి, అపీలును పరిష్కరించడం జరుగుతుందని దయచేసి గమనించండి.

**అప్పీలేటు అధికారి తరపున**
**అధీకృత సంతకందారు (ముద్ర)**

**ప్రదేశం :**

**తేదీ :**

# ఫారం - VII

## నోటీస్ ఫారం

## (24(1)వ నియమం చూడండి)

### రిజిస్టర్డు పోస్ట్ ద్వారా తిరుగు రశీదుతో

ఈ క్రింది వారి నుండి

శ్రీ ________________________________

________________________________

________________________________

ఈక్రింది వారికి

________________________________

________________________________

________________________________

విషయం :- 2002, జీవవైవిధ్య చట్టంలోని 61(బి) విభాగం క్రింద నోటీసు.

1) ________________________ చే జీవవైవిధ్య చట్టం, 2002, క్రింద నేరానికి పాల్పడ్డారని/ పాల్పడుతున్నారనే కారణంచేత.

2) నేను / మేము జీవవైవిధ్య చట్టం, 2002లోని నిబంధనల ఉల్లంఘన కోసం ........................ వారికి వ్యతిరేకంగా న్యాయస్థానంలో ఫిర్యాదును దాఖలు చేయాలనే నా / మా ఉద్దేశ్యానికి 2002, జీవవైవిధ్య చట్టంలోని. (61)బి విభాగం క్రింద ఇందుమూలంగా 30 రోజుల నోటీసును ఇస్తున్నాను.

3) నా / మా నోటీసుకు మద్ధతుగా నేను / మేము రుజువుకు సాక్ష్యంగా ఈ క్రింది పత్రాలను ఇందుములంగా జతపర్చడమయింది.

**ప్రదేశం :** **అధీకృత సంతకందారు (ముద్ర)**

**తేదీ :** **చిరునామా :**

## వివరణ

1) కంపెనీ పేరిట ఇవ్వాల్సిన నోటీసు విషయంలో, కంపెనీ తరుపున నోటీసుపై సంతకం చేయడానికి అధికారం గల వ్యక్తి దస్తావేజు సాక్ష్యాన్ని నోటీసుకు జతపర్చాలి.

2) ఆరోపిత నేరస్తుని పేరు, చిరునామాను ఇవ్వండి. ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా జీవవనరు / పరిజ్ఞానం / పరిశోధన / జీవపరీక్షణ / జీవ వినియోగం / మేధోసంపత్తి హక్కు/ పేటేంట్‌ను వినియోగిస్తున్న సందర్భంలో దానికి సంబంధించిన వివరాలు, వాణిజ్య వినియోగం ఏదైనా వున్నట్లయితే వాటి వివరాలను సమకూర్చవలయును.

3) ఆరోపిత ఉల్లంఘన / నేరాన్ని విచారణను జరపడం కోసం దస్తావేజు సాక్ష్యాలలో ఫోటోగ్రాఫ్, సాంకేతిక నివేదిక మొదలయినవి చేరివుంటాయి.

**(నెం.జె. 22018/57/2002–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

# ప్రకటనలు

న్యూఢిల్లీలోని పర్యావరణ, మంత్రిత్వశాఖచే జారీ చేయబడిన ప్రకటనలు ఎస్.ఓ. 1146 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 1వ విభాగం (3)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా 2003, అక్టోబరు 1వ తేది అవి అమలులోకి వచ్చే తేదీగా సదరు చట్టంలోని క్రింది విభాగాలను సమకూరుస్తున్నది అవేమిటంటే, జీవవైవిధ్య చట్టంలోని విభాగం 1,2, విభాగం 8 నుంచి 17 (రెండూ కలిసివున్న) 48,54,59,62,63,64,65 విభాగాలు 2003, అక్టోబర్ 1వ తేదీ నుండి అమలులో వుంటాయి.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

జి.ఎస్.ఆర్ 779 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 62వ విభాగం, (2) ఉపవిభాగం (ఎ) ఖండంతో పాటు (1) ఉప విభాగం ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది నియామావళిని చేస్తున్నది. అదేమిటంటే, 2003, ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఇతర సభ్యుల జీతం, భత్యాలు, ఉద్యోగ నిబంధనలు నియామావళి ఇది 2003, అక్టోబరు 1వ తేది నుండి అమలులో వుంటుంది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**
**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 1147 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 8వ విభాగంలోని (1) (4) ఉప విభాగాల ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అని పిలిచే ఒక సంస్థను ఈ క్రింది సభ్యులతో సదరు చట్టంలోని ఉద్దేశాల కోసం 2003, అక్టోబరు 1వ తేదీన, ఆ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం

ఇందుమూలంగా ఏర్పాటు చేస్తున్నది. 2003 అక్టోబరు 1వ తేదీ నుండి 8వ విభాగం (4)వ ఉప విభాగం ఖండం (ఎ) క్రింది సభ్యుడ్ని ఛైర్‌పర్సన్ / ఛైర్మన్‌గా నియమించడమయింది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003-సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 497 (ఇ) – 2003, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఇతర సభ్యుల జీతం, భత్యాలు ఉద్యోగ నిబంధనలు) నియామావళిలోని 5వ నియమంలోని (1)వ ఉప నియమంతో పాటుగా 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 8వ విభాగం, (1) (4) ఉప విభాగాల ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు క్రింది అధికారిక సభ్యులను కేంద్ర ప్రభుత్వం ఇందుములంగా నియమిస్తున్నది. ఆ ఉద్దేశం కోసం 2003, అక్టోబరు 1వ తేదిగల ప్రకటన సంఖ్య ఎస్.ఓ. 1147 (ఇ)ను సవరిస్తున్నది. 2004 ఏప్రిల్ 15వ తేది నుండి ఈ ప్రకటన అధికారిక రాజ పత్రంలో ప్రచురించిన తేదీ నుండి, ఆ తేదీన అమలులో వుంటుంది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003-సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

జి.ఎస్.ఆర్.261 (ఇ) – 2003, జీవవైవిధ్య చట్టంలోని 62వ విభాగం ద్వారాను 2003, జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ ఇతర సభ్యుల జీతం, భత్యాలు, ఉద్యోగ నిబంధనలు) నియామావళిని అధిక్రమణం చేయడం ద్వారాను అట్టి అదిక్రమణమునకు ముందు చేసిన లేదా చేయాలని వదిలివేసిన పనులు లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని మినహా, 2004, ఏప్రిల్ 15వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది నియామావళిని చేస్తున్నది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003-సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 753 (ఇ) – 2003 జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 1వ విభాగం (3)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని 2004,

జూలై 1వ తేదీన అవి అమలులోకి వచ్చే విధంగా సమకూరుస్తున్నది. విభాగం 3 నుండి 7 (రెండూ కలిసివున్న) విభాగాలు 18 నుంచి 47 (రెండూకలిసివున్న) విభాగాలు 49 నుంచి 53 (రెండూ కలిసివున్న) విభాగాలు 55 నుంచి 58 (రెండూ కలిసివున్న) మరియు 60, 61 విభాగాలు.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 1689 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 28,29 విభాగాలతో పాటుగా 62 విభాగం (2)వ విభాగంలోని (జి) (హెచ్) ఖండాలు, (1)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది నియామావళిని చేస్తున్నది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

జి.ఎస్.ఆర్ 156 – 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 14వ విభాగంలోని (2)వ ఉప విభాగం, 64వ విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ముందస్తు ఆమోదంతో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తన ఉద్యోగులు, అధికారుల నియామక విధానం, ఉద్యోగ నిబంధనలను క్రమబద్ధీకరించడానికి ఈ క్రింది నిబంధనావళిని ఇందుమూలంగా చేస్తున్నది.

**(ఎఫ్. నెం. జె. 22018/46/2003–సి.ఎస్.సి (బిసి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 1911 (ఇ) – 2002, జీవవైవిధ్య చట్టంలోని (3) ఉప విభాగం (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ఈ క్రింది మార్గదర్శకాలను చేస్తున్నది.

**(ఎఫ్. నెం. 26/4/2006–సి.ఎస్.సి)**

**దేశ్ దీపక్ వర్మ, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 1911 (ఇ)-2006, నవంబరు 8వ తేదీగల ప్రకటన ఎస్.ఓ. 1911 (ఇ)లోని 6,12 విభాగాలతో పాటుగా 2002, జీవవైవిధ్య చట్టంలోని 39వ విభాగం (1)వ ఉప విభాగం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని, భారత ప్రభుత్వం, పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ జీవవనరుల పలురకాల కోసం చట్టం క్రింద ఈ క్రింద సంస్థలను నిక్షిప్త స్థానాలుగా ఇందుములంగా నిర్దేశిస్తున్నది.

**(ఎఫ్. నెం. 26-15/2007-సి.ఎస్.సి)**
**ఏ.కె.గోయల్, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 2708 (ఇ) - 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 61వ విభాగంలోని (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని దిగువ పట్టికలో 2వ గడిలో నిర్ధిష్టపర్చిన అధికారులకు సదరుచట్టం క్రింద శిక్షించదగు నేరాల విషయంలో, పైన చెప్పిన పట్టికలోని 3వ గడిలో తత్సమానమైన నమోదులో ప్రతి ఒక్కరి ఎదురుగా నిర్ధిష్టపర్చిన అధికార పరిధిలోని ప్రాంతాలలో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇందుములంగా అధికారాన్ని కల్పించడమయింది. కేంద్ర ప్రభుత్వం ప్రజాప్రయోజనాల దృష్ట్యా అట్టి చర్య అవసరమని అభిప్రాయ పడినట్లయితే అట్టి అధికారాన్ని రద్దు పర్చవచ్చునని లేదా స్వయంగా సదరు విభాగం క్రింద అధికారాలను ఉపయోగించవచ్చుననే షరతుకు లోబడివుంటుంది.

**(ఎఫ్. నెం. 28-14/2008-సి.ఎస్.3 (ఎన్‌బిఏ)**
**ఏ.కె.గోయల్, సంయుక్త కార్యదర్శి**

ఎస్.ఓ. 120 (ఇ) - 2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లో 61వ విభాగంలోని (ఎ) ఖండం ద్వారా లభ్యమయిన అధికారాలను పురస్కరించుకొని 2008, నవంబరు 17వ తేదీగల నెం. ఎస్.ఓ. 2708 (ఇ)లో కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా క్రింది తదుపరి సవరణలను చేస్తున్నది.

**(ఎఫ్. నెం. 28-14/2008-సి.ఎస్.3 (ఎన్‌బిఏ)**
**ఏ.కె.గోయల్, సంయుక్త కార్యదర్శి**

# భారత ప్రభుత్వం
# పర్యావరణ, అడువుల మంత్రిత్వశాఖ
### న్యూఢిల్లీ, ప్రకటన, జూన్ 30, 2006

జి.ఎస్.ఆర్. 156-2002, జీవవైవిధ్య చట్టం (2003లో 18వ చట్టం)లోని 14వ విభాగంలోని (2)వ ఉపవిభాగం, 64వ విభాగం ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ తన సిబ్బంది అధికారుల నియామక విధానం, ఉద్యోగ నిబంధనలను క్రమబద్ధీకరించడానికి ఇందుమూలంగా ఈ క్రింది నిబంధనావళిని చేస్తున్నది అవేమిటంటే.

**1) సంగ్రహ నామం, ప్రారంభం**

1) ఈ నిబంధనావళిని 2006, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (అధికారులు, ఉద్యోగుల నియామకం, ఉద్యోగ నిబంధనలు) నిబంధనావళి అని పిలువవచ్చును.

2) అవి అధికారిక రాజపత్రంలో ప్రచురించిన తేదీ నుండి అమలులోకి వస్తాయి.

**2) జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ సిబ్బంది**

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలో అధికారులు, ఇతర ఉద్యోగుల పదవుల పేరు, వాటి సంఖ్య, వర్గీకరణ, వాటికి నిర్దేశించిన వేతన శ్రేణి ఈ నిబంధనావళికి జతపర్చిన అనుసూచిలో 1 నుంచి 4 వరకు గల గడులలో నిర్ధిష్టపర్చిన విధంగా వుంటాయి.

**3) నియమక విధానం, వయోపరిమితి, అర్హతలు మొదలగునవి**

సదరు పదవిలో నియామక విధానం, వయోపరిమితి, అర్హతలు, అందుకు సంబంధించిన ఇతర విషయాలు సదరు అనుసూచిలో 5 నుంచి 14 గడులలో నిర్ధిష్టపర్చిన విధంగా వుంటాయి.

**4) అనర్హతలు - సదరు పదవిలో నియమకం కోసం అనర్హులవుతారు.**

ఎ) భాగస్వామి జీవించి వున్న వ్యక్తితో వివాహం చేసుకొన్న లేదా ఒప్పందం చేసుకొన్న వ్యక్తి లేదా.

బి) భాగస్వామి జీవించి వుండి ఎవరేని వ్యక్తితో వివాహంచేసుకొన్న లేదా ఒప్పందం చేసుకొన్న వ్యక్తి.

అయితే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, ఇతర వ్యక్తితో వివాహం కోసం సంబంధించి అట్టి వ్యక్తికి వర్తించదగు వ్యక్తి పరచట్టం అనుమతించదగినదిగాను ఆ విధంగా చేయడానికి ఇతర కారణాలు వున్నాయని సంతృప్తి చెందినట్లయితే, ఈ నియమం వర్తింపు నుండి ఎవరేని వ్యక్తికి మినహాయింపు నివ్వవచ్చును.

**5) ఉద్యోగ నిబంధనలు**

భత్యాలు, సెలవు, భీమా నిధి, విరమణ వయస్సు, పింఛను, పదవీవిరమణ ప్రయోజనాలు, వైద్య సదుపాయాలు, ఇతర ఉద్యోగ నిబంధనాల విషయాలలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అధికారులు, ఉద్యోగుల ఉద్యోగి నిబంధనలను గ్రూపు – ఎ, గ్రూపు–బి, గ్రూపు – సి, గ్రూపు – డి పదవులకు ఆయా సందర్భాన్ని బట్టి ఆయా పదవులకు నిర్దేశించిన తత్సమాన వేతన శ్రేణులకు చెందిన కేంద్ర ప్రభుత్వం అధికారులు, ఉద్యోగులకు ఆయా సమయంలో వర్తింప చేయదగు అట్టి నియామావళులు, నిబంధనావళులకనుగుణంగా క్రమబద్ధీకరించాలి.

6. 1) **నియామక అధికారం :-** గ్రూపు–ఎ, గ్రూపు–బి, పదవుల నియమాలన్నిటిని జాతీయ జీవవైవిధ్య మండలి ఛైర్‌పర్సన్ / ఛైర్మన్ చేయాలి.

2) గ్రూపు–సి, గ్రూపు–డి పదవుల నియామకాలన్నిటిని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కార్యదర్శి చేయాలి.

## 7. సడలింపు చేయడానికి అధికారం

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆ విధంగా చేయడం. అవసరమని లేదా ప్రయోజనకరంగా వుంటుందని అభిప్రాయంగా వున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అందుకు గల కారణాలను వ్రాతపూర్వకంగా నమోదుచేసి ఉత్తరువు ద్వారా వ్యక్తుల ఏదేని తరగతి లేదా కేటగరీకి సంబంధించి ఈ నియమావళులలోని ఏవేని నిబంధనలను సడలించవచ్చును.

## 8. మినహాయింపు

ఈ విషయంలో క్రేంద ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసిన ఉత్తరువులకనుగుణంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు ఇతర వెనుకబడిన తరగతులు, ఎక్స్‌సర్వీసుమెన్, ఇతర ప్రత్యేక కేటగిరీల వ్యక్తుల కోసం సమకూర్చవల్సిన అవసరంవున్న రిజర్వేషన్లు, వయోపరిమితి సడలింపు, ఇతర రాయితీలపై ఈ నియమావళిలోని ఏదీ ప్రభావంచూపదు.

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| | | | | | | 50 సంవత్సరాలు (కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులకు 55 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక:** వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణ కోసంగల ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్ హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి డాక్టరల్ డిగ్రీ / జువాలజీ / బొటనీ/ మరైన్ బయోలజీ/ బయోటెక్నాలజీలలో ప్రథమ శ్రేణితో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత.<br><br><u>అనుభవ పరిపాలన</u><br>భారత ప్రభుత్వ నియమావళులలో కనీసం 5 సం॥రాల అనుభవంతోపాటుగా జీవవైవిధ్యం/ దర్యాప్తులు/ సంరక్షణ, నిర్వహణ, జాతీయ జీవవైవిధ్య వ్యూహాలపై స్థాయి సర్వేలో 14 సం॥రాల అనుభవం వుండాలి. | వర్తించదు | నేరు నియామకు కోసం రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 16,400–20,000 శ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>3) రూ. 14,300– 400– 18,300 శ్రేణిలో పదవులను లేదా కనీసం 4 సం॥రాల పాటు మాతృకేడర్ లేదా శాఖ తత్సమాన పదవులను నిర్వహిస్తున్న అధికారులు<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో ఈ నియామకానికి సరిగ్గా ముందు అదే సంస్థ / శాఖలో లేదా మరొక దానిలో నిర్వహించిన మరొక ఎక్స్–కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | (గ్రూపు–ఎ శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది (స్థిరీకరణ కేసులను పరిశీలించడానికి మాత్రమే)<br><br>1) కార్యదర్శి – పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ – ఛైర్మన్<br><br>2) ఛైర్మన్– జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ – సభ్యుడు<br><br>3) అదనపు కార్యదర్శి, పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ – సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| పరిపాలన అధికారి | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-ఎ నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 10000-325-15200 | వర్తించదు | లేదు | 45 సంవత్సరాలు (కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం జనరలు అభ్యర్థుల విషయంలో 50 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు తెగల వారికి చెందిన అభ్యర్థుల విషయంలో 55 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక:** వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి ప్రభుత్వ పరిపాలన శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత మరియు<br><br>**అనుభవం :**<br>కంప్యూటర్‌లో పరి పరిజ్ఞానంతో పాటు ప్రభుత్వ సంస్థలో పరిపాలన, సిబ్బంది పనులలో 10 సంవత్సరాల అనుభవం వుండాలి. | వర్తించదు | నేరు నియామకం కోసం రెండు సువత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యూలర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 8,000-13,500 శ్రేణిలో పదవిని లేదా కనీసం 5 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>3) రూ. 6,500-175-10,500 శ్రేణిలో పదవిని లేదా కనీసం 8 సం॥రాల పాటు మాతృకేడర్/ శాఖ తత్సమాన పదవిని నిర్వహిస్తున్న అధికారులు మరియు<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో ఈ నియామకానికి సరిగ్గా ముందు అదే సంస్థ /శాఖలో లేదా మరొక దానిలో నిర్వహించిన మరొక ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-ఎ శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) ఛైర్మన్- జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువ కాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-ఎ నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 10000-325-15200 | వర్తించదు | లేదు | 35 సంవత్సరాలు (కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారి అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక** : వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి బ్యాచిలర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత.<br><br>కంప్యూటరు పనిలో విషయ పరిజ్ఞానం<br><br>__అనుభవం :__<br>స్టెనోగ్రాఫీ, పరిపాలన, భారత ప్రభుత్వ నియమావళులలో 10 సంవత్సరాల అనుభవం వుండాలి. | వర్తించదు | నేరు నియామకం కోసం రెండు సువత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో<br>ఎ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 8,000-13,500 వేతన శ్రేణిలో పదవిని లేదా కనీసం 5 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>3) రూ. 6,500-175-10,500 వేతన శ్రేణిలో పదవిని లేదా కనీసం 8 సం॥రాల పాటు రెగ్యులర్ ప్రాతిపదికపై తత్సమాన పదవిని నిర్వహిస్తున్న అధికారులు;<br>బి) సంబంధిత స్టెనోగ్రఫీ రంగంలోను, పరిపాలన, భారత ప్రభుత్వ నియమావళులలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో ఈ నియామకానికి సరిగ్గా ముందు అదే సంస్థ /శాఖలో లేదా మరొకదానిలో నిర్వహించిన మరొక ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ట వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-ఎ శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1) ఛైర్‌పర్సన్ / ఛైర్మన్- జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువ కాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| అకౌంట్ల అధికారి | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-ఎ నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 8,000-275-13500 | వర్తించదు | లేదు | 21 నుంచి 30 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు / ఉత్తరువులకనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులకు జనరలు అభ్యర్థుల విషయంలో 40 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారి అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక** :వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

| నేరు నియామకం కోసం అవసరమయిన విద్యా, ఇతర అర్హతలు | నేరు నియమాకాల కోసం నిర్ణయించిన వయస్సు, విద్యార్హతలు పదోన్నతి పొందినవారి విషయంలో వర్తింపవుతాయా | ప్రొబేషన్ కాలపరిమితి ఏదేని వున్నట్లయితే | నియామక విధానం: నియామకాలను నేరు నియామకం ద్వారా లేదా పదోన్నతి ద్వారా లేదా డెప్యుటేషన్ / విలీనం ద్వారా చేయడం జరుగుతుందా? వివిధ విధానాల ద్వారా భర్తీ చేయబోయే పదవుల శాతం | నియామకం పదోన్నతి / డెప్యుటేషన్ / విలీనం ద్వారా అయిన సందర్భంలో ఏయే గ్రేడుల నుండి డెప్యుటేషన్ / విలీనాలను చేయడం జరుగుతుంది | శాఖ పదోన్నతి కమిటీ అమలులో వున్నట్లయితే దాని కూర్పు ఏమిటి; | నియామకాలను చేయడంలో ఏయే పరిస్థితులలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను సంప్రదించడం జరుగుతుంది |
|---|---|---|---|---|---|---|
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం / సంస్థ నుండి ఈ క్రింది అంశాలలో దేనిలోనైనా బ్యాచిలర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హత.<br><br>కామర్స్, గణితం, గణాంకాలు, ఆర్థిక శాస్త్రం, కంప్యూటర్ సైన్సు, ఆపరేషన్ రిసెర్చి, ఫైనాన్షియల్/ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంటు అకౌంటెన్సీ<br><br>**<u>అనుభవం :</u>** భారత ప్రభుత్వ నియమావళి, నిబంధనావళులలో ప్రావీణ్యాన్ని కలిగివుండి అసిస్టెంటు అకౌంట్ల అధికారి గ్రేడులో ప్రభుత్వ శాఖలలో 3 సంవత్సరాల అనుభవాన్ని కలిగి వుండటం, కంప్యూటర్ పనిలో పరిజ్ఞానం. | వర్తించదు | నేరు నియామకం కోసం రెండు సంవత్సరాలు | డెప్యుటేషన్ ద్వారా లేని పక్షంలో నేరు నియామకం ద్వారా | **డెప్యుటేషన్: కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలలో**<br>ఏ) 1) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికగల పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>2) రూ. 7,500-250-12,000 వేతనశ్రేణిలో పదవిని లేదా కనీసం 2 సం॥రాల పాటు రెగ్యులరు ప్రాతిపదికపై మాతృకేడర్ / శాఖలో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న; లేదా<br>3) రూ. 6,500-200-10,500 వేతనశ్రేణిలో పదవిని లేదా కనీసం 5 సం॥రాల పాటు రెగ్యులర్ ప్రాతిపదికపై మాతృశాఖలో/ కేడర్‌లో తత్సమాన పదవిని నిర్వహిస్తున్న అధికారులు మరియు<br>బి) సంబంధిత రంగంలోను అలాగే పరిపాలనలో అనుభవాన్ని కలిగి వున్న అధికారులు<br>**గమనిక :**<br>1) డెప్యుటేషన్ కాలపరిమితి సాధారణంగా 3 సం॥రాలకు మించి వుండకూడదు. ఇందులో అదే సంస్థ / శాఖలో లేదా మరొక దానిలో ఈ నియమాకానికి సరిగ్గా ముందు నిర్వహించిన ఎక్స్-కేడర్ పదవి డెప్యుటేషన్ కాలపరిమితి కూడా చేరివుంటుంది.<br>2) డెప్యుటేషన్ ద్వారా నియామకం కోసం గరిష్ఠ వయోపరిమితి దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి 56 సం॥రాలను మించి వుండరాదు. | గ్రూపు-ఎ శాఖీయ పదోన్నతి కమిటీ ఈ క్రింది వారితో ఇమిడి వుంటుంది.<br>1)ఛైర్‌పర్సన్-ఛైర్మన్ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - ఛైర్మన్<br>2) కార్యదర్శి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ - సభ్యుడు<br>3) ఒక సహ ఎంపిక సభ్యుడు ప్రాధాన్యత ముఖ్యంగా భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ హోదాకు తక్కువ కాకుండా షెడ్యూల్డు కులాలు, లేదా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు - సభ్యుడు | వర్తించదు |

| పదవి పేరు | పదవుల సంఖ్య | పదవి వర్గీకరణ | వేతన శ్రేణి | సెలక్షన్ పదవిగా లేదా సెలక్షన్‌యేతర పదవిగా వున్నదా | 1972, కేంద్ర సివిలు సర్వీసుల (పింఛను) నియమావళిలోని 30వ నియమం క్రింద సర్వీసు సంవత్సరాల ప్రయోజనాన్ని అనుమతించడం జరుగుతుంది | నేరు నియామకానికి వయోపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| న్యాయ సలహాదారుడు | 1 *(2006) పని భారంపై ఆధారపడి మార్పుకు లోబడి | గ్రూపు-ఎ నాన్-గెజిటెడ్ (మినిస్టీరియల్) | రూ. 7,500-250-12000 | వర్తించదు | లేదు | 40 సంవత్సరాలు (ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆయా సమయాలలో జారీ చేసిన ఆదేశాలు లేదా ఉత్తరువులకనుగుణంగా జనరలు అభ్యర్థుల విషయంలో 45 సంవత్సరాల వరకు, షెడ్యూల్డు కులాలు లేదా షెడ్యూల్డు తెగల వారి అభ్యర్థుల విషయంలో 50 సంవత్సరాల వరకు సడలింపు వుంటుంది).<br><br>**గమనిక** :వయోపరిమితిని నిర్ణయించేందుకు నిర్ణాయక తేదీగా భారతదేశంలోని అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరణకు ముగింపు తేదీ వుంటుంది. (అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని లడక్ డివిజను, లాహూల్, స్పిటి జిల్లా, చంబా జిల్లాలోని పంగి సబ్ డివిజన్, హిమాచల్ ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులు లేదా లక్ష ద్వీప్‌లలో వున్నవారికి నిర్ణయించిన ముగింపు తేదీ కాదు). |

